
# వితండవాదం

- తిరుమలశ్రీ



నేను ఎయిర్‌పోర్టుకు బయలుదేరుతూంటే హఠాత్తుగా ఊడిపడ్డాడు గిరి. ఎప్పుడొచ్చినా ముందుగా టెలిఫోన్ చేసి మరీ వచ్చేవాడు, ఆ రోజు అలా చెప్పా పెట్టకుండా రావడం కించిత్తు ఆశ్చర్యం కలిగించింది నాకు.

"మళ్ళీ టూరేనా?" అనడిగాడు గిరి సోఫాలో చతికిలబడుతూ.

"ఔను, ఢిల్లీ వెళ్తున్నాను" అన్నాను నేను వాచ్ చూసుకుంటూ. ఫ్లయిట్ రిపోర్టింగ్ టైమ్‌కింకా తగు వ్యవధి ఉంది.

గిరి గొంతుక ఆలకించి మా ఆవిడ లోపలి నుంచి వచ్చింది. పరామర్శలు అయ్యాక, "లత పెళ్ళి ఎంతవరకు వచ్చిందన్నయ్యా?" అనడిగింది.

"ఆ శుభవార్తే తెచ్చానమ్మా" అన్నాడు గిరి నవ్వుతూ.

వాడు నవ్వితే ఫిల్మ్ యాక్టర్ గిరే గుర్తుకొస్తూంటాడు నాకు. మనిషి కూడా ఇంచుమించు అలాగే ఉంటాడు. యాభయ్యో పడి

ప్రథమ భాగంలో వున్న చక్కటి వ్యవహార దక్షత కలవాడు. క్లయింట్స్‌కి అతనిమీద మంచి గురి ఉంది. పెద్దగా చదువుకోలేదు వాడు. అయినా ఓ సామాన్య రెంటల్ బ్రోకర్‌గా జీవితం ఆరంభించి పదేళ్ళలో రియల్ ఎస్టేట్ బిజినెస్‌కి ఎదిగాడు. సంపాదించింది పెద్దగా లేకపోయినా మంచి పేరు తెచ్చుకున్నాడు.

చిన్ననాటి స్నేహం మాది. ఉద్యోగంలో అంచెలంచెలుగా పైకెక్కి ఈనాడు నేను ఓ టాప్ ఎడ్మినిస్ట్రేటర్‌నయినా మా స్నేహం మాత్రం చెక్కు చెదరలేదు.

గిరి సంతానం ఇద్దరూ ఆడపిల్లలే. పెద్దపిల్ల లత అందంగా, ఆకర్షణీయంగా వుంటుంది. ఈ మధ్యనే పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది.

లత కోసం ఎన్నో సంబంధాలు చూశాడు గిరి. ఒక్కటీ కుదరలేదు. కారణం వరుడి తరఫునవారు కోరే కట్నాన్ని తట్టుకునే శక్తీ, గొంతెమ్మ కోర్కెలు తీర్చే స్తోమతా వాడికి లేకపోవడమే. కట్నాల రేట్లు క్షిపణులను మించిన ఎత్తుకు ఎగిరిపోతున్నాయి ఆకాశంలో. స్కూలు డ్రాప్ అవుట్ కూడా లక్ష రూపాయలకు తక్కువ పలకడంలేదు. తల్లిదండ్రుల ఆశలకు అంతులేకుండా పోతోంది. సిగ్గుమాలి కొడుకుల్ని పెళ్ళిళ్ళ సంతలో పశువుల కంటే హీనంగా వేలం వేస్తున్నారు.

మూణ్ణెళ్ళ క్రితం ఓసారి నా దగ్గరకొచ్చి వాపోయాడు గిరి. కట్నాల బెడద నుంచి ఆడపిల్లల తల్లిదండ్రులకు విముక్తి అంటూ లేదా అని! ఆ మధ్య ఓ సంబంధం చూశాడట. కుర్రాడు డిగ్రీ చదివాడట. ఓ తాలూకాఫీసులో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నాడట. ఐదు లక్షలడిగారట. వాటికి తోడు ఆడపడుచు లాంఛనాలు మరో లక్ష. పెట్టవలసిన వస్తువుల జాబితా సరేసరి. ఆ కుర్రాడికంటే పిల్ల ఎక్కువ చదువుకున్నదీ, అందమైనదీను. అయినా అవేవీ లెక్కలోకి రాలేదు.

గిరిని చూస్తే జాలివేసింది నాకు. వాడిని ఓదార్చి నెల తిరక్కుండానే మంచి సంబంధమొకటి తెచ్చాను లతకి. కుర్రాడు పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ఓ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లో ఆఫీసరుగా పనిచేస్తున్నాడు.

గిరి, నేను వెళ్ళి ఆ కుర్రాణ్ణి చూసి వచ్చాము. సన్నగా, పొడవుగా, హ్యాండ్‌సమ్‌గా ఉన్నాడు. అతన్ని చూడగానే ఓ విధమైన ఇష్టం ఏర్పడిపోయింది మాలో. లోపాయికారీగా ఆరా తీస్తే తెలిసింది. కుర్రాడు మంచివాడనీ, ప్రిన్సిపుల్డ్ అనీను. పైపెచ్చు, కట్నం తీసుకోవడానికి అతను బద్ధ విరుద్ధుడట. ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కూడా చాలా బావుంది. ఆ సంబంధం అన్ని విధాలా నచ్చింది మాకు. దాన్ని ఖాయం చేసేయమని సలహా ఇచ్చాను గిరికి.

ఆ తరువాత నేను తరచూ అఫీషియల్ టూర్స్‌లో వుండడంవల్ల సుమారు నెల రోజుల వరకు మేము కలుసుకోవడం జరగలేదు. ఇదిగో, ఇప్పుడు ఆ శుభవార్తే మోసుకొచ్చాడు.

గిరి అందించిన ప్యాకెట్‌లోంచి స్వీటు ఒకటి తీసుకుని తింటూ, "ఇటువంటి సంబంధం లభించడం లత నిజంగా అదృష్టవంతురాలేనని చెప్పాలి!" అన్నాను ఆనందంగా.

"ఔను" అన్నాడు గిరి చూపులు తిప్పుకుంటూ.

"కాని... కుదిర్చింది ఆ ఆఫీసరు సంబంధం కాదు" అన్నాడు గొణుక్కుంటున్నట్లుగా.

తెల్లబోయి చూశాను నేను.


నా చూపుల్ని తట్టుకోలేనట్లు తల వంచుకుని మెల్లగా అన్నాడు గిరి, "సత్యా ఐదు లక్షల

## సాధారణ వ్యాధులు - పండ్లు

సాధారణంగా పండ్లు అనేక రకాల వ్యాధులకు నివారణను కలుగజేస్తాయి. ఛాతి, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, గుండెకు సంబంధించిన, కడుపునొప్పి వంటి బాధలు, లివర్‌కుసంబంధించిన వ్యాధులు, కిడ్నీకి సంబంధించిన మరికొన్ని శారీరక బాధలకు పండ్లరసాలు, జ్యూస్‌లు చాలావరకు నివారణను కలుగచేస్తాయి.

| | |
|---|---|
| **మద్యపానం** | : అన్ని రకముల పండ్ల రసాలు |
| **రక్తమాంద్యము పాండురోగము** | : ద్రాక్ష, సీమరేగు పండ్లు |
| **శ్వాసకోశ వ్యాధులు** | : ద్రాక్ష, పైనాపిల్, నిమ్మ |
| **ఉబ్బసం** | : నిమ్మకాయ, నిమ్మరసం |
| **క్యాన్సర్** | : ద్రాక్ష, చెర్రీ పండ్లు |
| **కోల్డ్, శీతలం** | : నిమ్మ, నారింజ, ద్రాక్ష, పైనాపిల్ |
| **మలబద్ధకము** | : యాపిల్, ద్రాక్ష, నిమ్మ |
| **అతిసార వ్యాధి** | : నిమ్మ, పైనాపిల్ |
| **దురదలు, గజ్జి** | : ద్రాక్ష |
| **వాతరోగము** | : అనాసపండు |
| **గుండెజబ్బులు** | : ఎండుద్రాక్ష, నిమ్మ, చెర్రీ |
| **అధిక రక్తపోటు** | : ద్రాక్ష, అన్ని పండ్లు |
| **జాండిస్** | : నిమ్మ, ద్రాక్ష |
| **లివర్ వ్యాధులు** | : నిమ్మ, ద్రాక్ష |
| **పైల్స్** | : నిమ్మ, నారింజ, అనాసపండ్లు |

**- ఎ.ఎల్.సువర్చల**






ఎవరు "మంచివాడు"?

మునిగిపోతున్న వాడి నెత్తిమీద "రాయి' వెయ్యనివాడు!

✳ ✳ ✳

"పరీక్షలు" దేనికి?

సత్తాలేని సన్నాసులు "కాపీ" కొట్టడానికి!

✳ ✳ ✳

"హెల్మెట్ల కంపెనీలు" కోట్లు ఎప్పుడు ఆర్జిస్తాయి?

వాహన చోదకులంతా వాటిని ధరించినప్పుడు!

✳ ✳ ✳

పిల్లల "కాన్వెంటు చదువులు" దేనికి?

గృహస్థులంతా "అప్పులు" చెయ్యడానికి!

✳ ✳ ✳

"తొంభై ఏళ్ళ తొక్కు" కూడా "వద్దు" అనని మాట ఏది?

"మళ్ళీ పెళ్ళి"!

✳ ✳ ✳

"ఆస్తిపాస్తులు" ఎందుకు?

"వారసులు" "కాలుమీద కాలు" వేసుకుని బ్రతకడానికి!

✳ ✳ ✳

"మేనమామలు" దేనికి?

"మేనకోడలు" పెళ్ళికూతురైనప్పుడు "బుట్ట"లో పెట్టి మోసుకు రావడానికి!

✳ ✳ ✳

"బ్యాంక్ బ్యాలెన్స్" కళకళలాడుతూ ఎప్పుడు ఉంటుంది?

"బల్ల క్రింద చెయ్యి" పెట్టే "ఉద్యోగం" దొరికినప్పుడు!

✳ ✳ ✳

స్త్రీలకు "కట్టూ-బొట్టూ" దేనికి?

ఇల్లు కళకళలాడటానికి!

✳ ✳ ✳

మన "కళ్ళు" "ఆనందం"గా ఎప్పుడు మెరుస్తాయి?

ప్రక్కవాడి "కొంప" కూలిపోయినప్పుడు!

❋

కట్నానికి ఒప్పుకుని ఆ తాలూకాఫీసు గుమాస్తా సంబంధాన్నే ఖాయం చేశాను".

తీక్షణంగా చూశాను వాడి వంక, "బట్ వై?" దాదాపు అరిచినట్లుగా అన్నాను.

"అంత ఖర్మేం పట్టింది?"

"సింపుల్. ఆ పబ్లిక్ సెక్టార్ కుర్రాడు ఆఫీసరైనా ప్రిన్సిపుల్డ్ కలవాడని ఆలకించాం. మన దేశంలో నీతి, నిజాయితీ గల ఆఫీసర్ల గతి ఏమిటో మనం బాగా ఎరిగున్నదే!" నిదానంగా అన్నాడు గిరి.

"ఇంతెందుకు? నీ సంగతే తీసుకో! నీ నీతి, నిజాయితీ కేరీర్‌లో టాప్ పొజిషన్‌కి ఎదగడానికి దోహదం చేసిన మాట నిజమే కావచ్చును కానీ, ఆర్థికంగా నువ్వేం బాగుపడ్డావ్? నథింగ్! సుమారు ముప్పయ్యేళ్ళ సర్వీసులో సొంత ఇల్లు కూడా అమర్చుకోలేకపోయావు. పైపెచ్చు నీ ఆనెస్టీ అడ్డుగా వుందని వెస్టెడ్ ఇంటరెస్ట్ అడుగడుగునా నీకు ఆపదలు తలపెడుతూనే ఉన్నాయి..."

"వాట్ నాన్సెన్స్ ఆర్ యూ టాకింగ్?" కోపం ఆపుకోలేక అరిచాను.

"ఔను సత్యా! నీతి, నిజాయితీ కడుపు నింపుతాయంటే నమ్మగల రోజులు కావివి.... తాలూకాఫీసు గుమాస్తాకి ఓ పొజిషన్ అనేది లేకపోవచ్చును. ఉద్యోగం చిన్నదే కావచ్చును. కాని, రెండు చేతులా సంపాదనే! ఐ మీన్ ద కైండాఫ్ సైడ్ మనీ!" అంటున్న గిరిని పట్టుకొని నాలుగు ఉతకాలన్నంత ఉక్రోషం కలిగింది నాకు. "ఇట్స్ ఏ బుల్‌షిట్!" అన్నాను నిగ్రహించుకుంటూ.

"నా నిర్ణయానికి నువ్వు అప్‌సెట్ అవుతావని నాకు తెలుసురా. కాని, ప్రాక్టికల్‌గా ఆలోచించి చూశాను. లత జీవితం ఆ ఆఫీసరుతో కంటే ఈ సంబంధమైతేనే సౌఖ్యంగా వుంటుందనిపించింది నాకు" అన్నాడు గిరి నచ్చజెప్పటానికి ప్రయత్నిస్తూ. "లత కూడా అంగీకరించింది".

వాడి వితండవాదానికి స్టన్నయ్యాను నేను. నోట మాట రాలేదు. వాడి పలుకులకు నాకు మతిపోయింది. "భగవాన్! మనిషి దురాశ అనే జాడ్యం నుంచి ఎప్పుడు బయటపడతాడు? క్యాన్సరు, ఎయిడ్స్, టీ.బి. వంటివి బహిర్గతమవుతాయి కనుక తగిన వైద్యం చేయించుకోవచ్చును. కానీ, ఈ దురాశ అనే మహమ్మారి మనిషిని లోలోపలే దొలిచేస్తుంటే ఎవరు కాపాడగలరు? తన తప్పుడు ఆలోచనలతో బంగారంలాంటి సంబంధాన్ని వదులుకుని లత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడు ఈ దుర్మార్గుడు!" నా మనసు విలవిల్లాడిపోయింది.

పాపం లత! పూర్ గాల్! ఆ పిల్లను బలవంతంగా ఒప్పించి వుంటాడు త్రాష్టుడు.

కాని, లత వాడి కూతురు. ఎంతైనా నేను పరాయివాణ్ణి. నా హద్దులు నాకున్నాయి గదా!

నిస్సహాయంగా మా ఆవిడ వంక చూశాను. ఆమె కళ్ళల్లో లత పట్ల జాలి ద్యోతకమయింది.

నా నోట్లోని స్వీటు చేదుగా మారిపోవడంతో, మౌనంగా వెళ్ళి కారులో కూర్చున్నాను ఎయిర్ పోర్ట్‌కి వెళ్ళడానికి. ❋